
మందమర్రిలోని పబ్లిక్ కాన్ఫరెన్స్ హాల్


చెన్నూర్‌లోని 100 పడకల దవాఖాన


బెల్లంపల్లిలోని 100 పడకల దవాఖాన


మందమర్రిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల


మంచిర్యాల జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్ భవనం


బెల్లంపల్లిలోని చిల్డ్రన్స్ పార్కు

# మంచిర్యాల మహాద్భుతం

## జిల్లా ఆవిర్భావంతో కండ్లు చెదిరే ప్రగతి

- ప్రజలకు చేరువైన పాలన, సంక్షేమం..
- పదేళ్ల అభివృద్ధికి అద్దంపట్టే దృశ్యమాలిక

గడిచిన పదేళ్లలో మంచిర్యాల మహాద్భుతమైన ప్రగతిని సాధించింది. ప్రత్యేక జిల్లా కావాలనే చిరకాల డిమాండ్ ఏడేళ్ల క్రితం నెరవేరింది. దీంతో ఏ అక్కర వచ్చిన ఆదిలాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయింది. పాలన ప్రజలకు చేరువైంది. సంక్షేమం ప్రజల ఇంటి ముందుకొచ్చింది. కలెక్టర్ కావాలన్న, డీసీపీని కలవాలన్న, జిల్లా స్థాయి అధికారులను కలవాలన్నా అందరూ మంచిర్యాలలోనే అందుబాటులో ఉంటున్నారు. విద్య, వైద్య, రవాణా రంగాల్లో పురోగతి కండ్ల ముందే కనిపిస్తున్నది. ఓ మెడికల్, నర్సింగ్ కాలేజీ వచ్చింది. అద్భుతమైన కలెక్టరేట్ సౌధం జిల్లాకే తలమానికంగా నిలుస్తున్నది. అన్నింటికి మించి లెక్కలేనన్ని అభివృద్ధి పనులు ఈ పదేళ్లలో జరిగాయి. జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాల్లో దాదాపు రూ.5 వేల కోట్ల పనులు జరిగాయి. పదేళ్ల అభివృద్ధికి అద్దంపట్టే 'నమస్తే తెలంగాణ' చిత్రమాలిక..

*- మంచిర్యాల, నవంబర్ 29(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*


మంచిర్యాలలోని బస్తీ దవాఖాన



మంచిర్యాలలోని మెడికల్ కళాశాల


బెల్లంపల్లిలోని చిల్డ్రన్స్ పార్కు


మందమర్రిలో ఓపెన్ జిమ్


బెల్లంపల్లిలో సింగరేణి స్థలంలో కట్టుకున్న ఇండ్లకు పట్టాలు అందుకున్న కాలనీ వాసులు


బెల్లంపల్లిలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంకు, పంపుహౌస్